తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జనవరి 10, 2026 | సంపుటి-2 సంచిక-21 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

- ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా
- సీఎం కప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై విస్తృత ప్రచారం చేయాలి
- త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ప్రభుత్వం అడుగులు
- సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్

4







# ఫ్లెక్సీల పాలిటిక్స్..

## అర్భాటం జోరు.. ప్రజల్లో బేజారు

- ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా.. తానే చైర్మన్
- మున్సిపల్ ఎన్నికల కోసం ప్రజల్ని మభ్యపెట్టేందుకు వస్తున్నా లీడర్లు
- హైదరాబాద్ లో ఉంటూ తానే చేర్మెన్ అంటూ ప్రచారం
- పబ్లిక్ అన్ని గమనిస్తున్నారంటున్నా విశ్లేషకులు
- ఈసారి బడా లీడర్లకు ఝలక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్న ఓటర్లు
- హన్మంతన్న, ఎమ్మెల్యే ఆశీస్సులున్నవారే చైర్మన్

3

త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ లో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. త్వరలో నోటిఫికేషన్ వస్తుందంటూ సంకేతాలు వెలువడుతుండటంతో మెదక్ లో ఫ్లెక్సీల పాలిటిక్స్ జోరందుకుంది. పండగలైన, పెద్ద లీడర్ల బర్త్ డే వేడుకలైన వారి మెప్పు పొందెందుకు బడా బడా ఫ్లెక్సీలు వేస్తున్నారు. కాంగ్రెస్ లో ఒకరిద్దరు, బీఆర్ఎస్ లో ఒకదరిద్దరూ తామే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులమంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. పబ్లిక్ అన్ని గమనిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ సారి బడా లీడర్లకు ఝలక్ ఇచ్చేందుకు ఓటర్లు కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతన్న, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆశీస్సు లున్నవారే చైర్మన్ సీటులో కూర్చుంటారనే చర్చ మెదక్ లో జోరుగా సాగుతోంది.

-ప్రత్యేక ప్రతినిధి, (సిరి న్యూస్ )

# తహసీల్దార్ బదిలీ


సిరి
నేనే రాజు.. నేనే మంత్రి.!
తహసీల్దార్ కార్యాలయంలో సీతయ్య!
- తనకు అనుకూలంగా రూల్స్ చేంజ్
- ధర్బార్‌ను తలపిస్తున్న కార్యాలయం
- ...ంది స్థాయి ఉద్యోగులకు వేధింపులు
- ...స్తే ఏం చేస్తారో చేసుకోమని బెదిరింపులు..
- ...కి వచ్చిన సిబ్బందికి ఆస్పెంట్ వేస్తున్న వైనం
- ...టికి మెమోలు జారీ
- ...రంలో నాటిన మొక్కలు
- ...ర్ ఆదేశాల మేరకు తొలగింపు..
- ...మయ పాలన లేకుండా రాత్రుల్లోనూ రిజిస్ట్రేషన్లు!

తహసీల్దార్ కార్యాలయానికి నిత్యం రిజిస్ట్రేషన్లు, భూమి సమస్యలు, వివిధ సర్టిఫికెట్ల నిమిత్తం అర్జీలు పట్టుకుని ప్రజలు వస్తుంటారు. కార్యాలయంలో ఉన్న అధికారులు ప్రజల అర్జీలు పరిశీలించి వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి అందరికి ఆదర్శంగా ఉండాలి. కానీ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఇందుకు విరుద్ధం. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ నేను సీతయ్యను.. నేను చెప్పిందే వినాలి అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చే వారు ఖచ్చితంగా చెప్పులను బయట వదిలి రావాల్సిందే అని హుకుం జారీ చేశారు.. కాదని ఎవరైనా లోపలికి వస్తే.. వేధింపులు తప్పవని ఆరోపణలు ఉన్నాయి.. తహసీల్దార్ తన కార్యాలయాన్ని వ్యక్తిగత దర్బార్‌లా మార్చుకుని "నేనింతే... నేను చెప్పిందే వేదం" అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కింది స్థాయి ఉద్యోగులకు వేధింపులు తప్పడం లేదు. డ్యూటీకి వచ్చినా సిబ్బందికి ఆస్పెంట్ వేసి చీటికి మాటికి మెమోలు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి..

- ఝరాసంగం, (సిరి న్యూస్)

08 Jan 2026 - Page 1
epaper.siridaily.com

సిరి ఎఫెక్ట్

- సిరి కథనంతో స్పందించిన యంత్రాంగం
- విచారణ చేపట్టిన జిల్లా అధికారులు
- బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం తహసీల్దార్ వ్యవహరిస్తున్న సిరి దినపత్రికలో వచ్చిన వార్తకు అధికార యంత్రాంగం కదిలింది.. తహసీల్దార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. గురువారం రోజు సిరి దినపత్రికలో నేనే రాజు.. నేను మంత్రి.. అంటూ ప్రత్యేక కథనం ప్రచురించడం జరిగింది. దీనిపై అధికారులు సీరియస్ గా స్పందించారు. ఎమ్మార్వో తిరుమలరావు ఒంటెద్దు పోకడలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి స్థానిక ఎమ్మార్వోను బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. కాగా వార్తను ప్రచురితం చేసిన సిరి న్యూస్ రిపోర్టర్ కు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అభినందిస్తున్నారు.

- ఝరాసంగం,(సిరిన్యూస్)


GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, SANGAREDDY
PRESENT: P PRAVINYA, IAS.,

Proc. No. A1/942/2025-2 Date:09.01.2026

Sub: TSCS (Ex.Br), Rules, 1992 – Postings and Deputations orders of certain Tahsildars and Deputy Tahsildars- Orders Issued.

Ref: CCLA Procgs No. Ser.III (2)/3210270/2025, dt: 15.12.2025

-o0o-

ORDER:

In compliance to the orders issued vide reference read above, Sri N Hari babu, Tahsildar who has allotted to Sangareddy District, is hereby posted as Divisional Administrative Officer, Sangareddy in O/o the Revenue Divisional Officer, Sangareddy and directed to work as Tahsildar, Patancheru Mandal on deputation basis.

Subsequently on administrative grounds, the following deputations of ...

# ఫోరం అధ్యక్షుడి ఎంపికలో తీవ్ర ఉత్కంఠ

- తగ్గేదెలే అంటున్న ఏడుగురు సర్పంచులు
- పార్టీ పెద్దల సమక్షంలో సుదీర్ఘ చర్చలు
- పోటీదారుల్లో కుదరని సయోధ్య
- పని చేయని బుజ్జగింపుల పర్వం

2




# నర్సాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి
- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి,

6






# ఫోరం అధ్యక్షుడి ఎంపికలో తీవ్ర ఉత్కంఠ

- తగ్గేదెలే అంటున్న ఏడుగురు సర్పంచులు
- పార్టీ పెద్దల సమక్షంలో సుదీర్ఘ చర్చలు
- పోటీదారుల్లో కుదరని సయోధ్య
- పని చేయని బుజ్జగింపుల పర్వం

**హత్నూర, జనవరి 9 (సిరి న్యూస్):** హత్నూర మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపిక తీవ్ర ఉత్కంఠతను రేకెత్తిస్తోంది. నువ్వా..నేనా.. అంటూ పోటీ పడుతున్నారు. వారి మధ్య సయోధ్య కుదరక పోవడంతో రంగంలోకి దిగిన పార్టీ వర్గాలు వారిని ఒప్పించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఎంత బుజ్జగించినా పోటీదారులు ససేమిరా అంటుండటంతో ఫోరం మండలాధ్యక్షుడి ఎంపిక వాయిదా పడుతూ వస్తుంది.

కాసాల సర్పంచి కొటంల వెంకటేశం, సిరిపుర సర్పంచి భూపాల్ రెడ్డి, గుండ్ల మాచునూర్ సర్పంచి బేగరి శ్రీహరి, లింగాపూర్ సర్పంచి మణిదీప్, సాదుల్ నగర్ సర్పంచి లక్ష్మి, చిక్ మద్దూర్ సర్పంచి ప్రవీణ, కొన్యాల సర్పంచి సుజాతలు ఫోరం అధ్యక్ష పీఠం కోసం పోటీ పడుతున్నారు. పార్టీ హైకమాండ్ పరిశీలనలో పోటీదారులంతా సమవుజ్జీలుగా తేలడంతో ఎవరికి అధ్యక్ష పీఠాన్ని కట్టపెట్టాలో తేల్చుకోలేకపోతున్నారని తెలుస్తుంది. ఇదిలా ఉండగా మిగతా మండలాల్లో సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుళ్ళ ఎంపిక ప్రక్రియ ఎప్పుడో పూర్తి అయ్యింది. ఒక్క హత్నూర మండలానికి సంబంధించిన ఫోరం అధ్యక్షుడి ఎంపిక మాత్రం పెండింగ్ లో ఉంది. ఇదిలాగే కొనసాగితే మున్ముందు జిల్లా స్థాయిలో ఫోరం అధ్యక్షులకు ఏదైనా ఉన్నత పదవి పొందే అవకాశం వస్తే ఆ జాబితాలో హత్నూర లేకుండా పోయే ఆస్కారం ఉంటుంది. కాబట్టి పంతాలకు, పట్టింపులకు, ఈర్ష్య ద్వేషాలకు వెళ్ళకుండా కలిసికట్టుగా సమన్వయంతో ఒక నిర్ణయానికి వస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# దక్షిణ భారత విజ్ఞాన మేళా ఏర్పాట్లు

## సిద్ధవుతున్న గాడియం పాఠశాల

**పటాన్ చెరు, సిరి న్యూస్:** దక్షిణ భారత విజ్ఞాన మేళాకు కొల్లూరు లోని గాడియం పాఠశాల ముస్తాబు అవుతోంది. ఈ నెల 18 నుండి 23 వరకు దక్షణ భారతదేశం లోని అయిదు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రభుత్వం లోని విద్యా సంస్థలు ఇందులో పాల్గొని వారి వారి ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఇందుకోసం జిల్లా విద్యా శాఖ అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది. దక్షిణ భారత దేశంలో నీ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, కర్నాటక, తమిళనాడు, లక్షదీవుల నుండి 210 ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ఎస్ సి ఈ ఆర్ టీ, బెంగుళూరు లోని విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, టెక్నాలజికల్ మ్యూజియం (వీ ఐ టీ ఎం), తో కలిపి సంయుక్త నిర్వహణ లో చేపడుతున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రాజెక్టుల ను ప్రదర్శిస్తారు. ముఖ్య తేదీలు పాల్గొనేవారు జనవరి 18, 2026న వేదికకు చేరు కోవాల్సి ఉంటుంది మేళా జనవరి 19 నుంచి 23 వరకు నిర్వహిస్తారు. రామచంద్ర పురం మండలం కొల్లూరు లోని గౌడియం ఇంటర్నేషనల్ స్కూల్ ఇందుకు వేదిక కానుంది.

## కమిటీ లు ఏర్పాటు

ఇలా ఉండగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థులు, వారి వెంట వచ్చే గైడ్ టీచర్ లకు వసతి సౌకర్యం కల్పించేందుకు సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందు కోసం మొత్తం 22 కమిటీలు ఏర్పాటు చేశారు. వసతి, భోజనం, ప్రతి ఒక అంశం పరిగణన లోకి తీసుకుని కమిటీలు ఏర్పాటు








చేశారు. మొత్తం 210 మంది విద్యార్థులు, వారికి తోడుగా ఇంకో 210 మంది గైడ్ టీచర్లు హాజరయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు గౌడియం స్కూల్ లో కమిటి సభ్యుల తో విద్యా శాఖ అధికారులు ఒక సమన్వయ సమావేశం కూడా నిర్వహించారు.



## కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం

సౌతిండియా సైన్స్ ఫెయిర్ నన్ను విజయవంతం చేయాలని ఎస్ఈఆర్టీ డైరెక్టర్ రమేశ్ అన్నారు. 2026 సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం గురువారం నాడు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఈఆర్ట్ డైరెక్టర్ రమేశ్ పేర్కొన్నారు. ముత్తంగి డివిజన్ పరిధి లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ నెల 18 నుంచి 23 వ తేదీ వరకు జరగనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లపై గురువారం సన్నాహక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఎస్సీఈ ఆర్ట్ డైరెక్టర్ రమేశ్, జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా 22 కమిటీలకు సంబంధించిన కన్వీనర్ల తో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సీఈ ఆర్ డైరెక్టర్ రమేశ్ మాట్లాడుతూ.... వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థుల భాష, ఆహార అలవాట్లు, సాంస్కృతిక భిన్నతల ను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలు నిర్వహణ చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాండు హాజరయ్యారు. జిల్లాకు వచ్చిన ఈ ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి లింభాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గాడియం స్కూల్ ఏజీఎం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఫ్లెక్సీల పాలిటిక్స్..

## అర్భాటం జోరు.. ప్రజల్లో బేజారు

- ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా.. తానే చైర్మన్
- మున్సిపల్ ఎన్నికల కోసం ప్రజల్ని మభ్యపెట్టేందుకు వస్తున్నా లీడర్లు
- హైదరాబాద్ లో ఉంటూ తానే చేర్మెన్ అంటూ ప్రచారం
- పబ్లిక్ అన్ని గమనిస్తున్నారంటున్నా విశ్లేషకులు
- ఈసారి బడా లీడర్లకు ఝలక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్న ఓటర్లు
- హన్మంతన్న, ఎమ్మెల్యే ఆశీస్సులున్నవారే చైర్మన్

**త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ లో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. త్వరలో నోటిఫికేషన్ వస్తుందంటూ సంకేతాలు వెలువడుతుందటంతో మెదక్ లో ఫ్లెక్సీల పాలిటిక్స్ జోరందుకుంది. పండగలైన, పెద్ద లీడర్ల బర్త్ డే వేడుకలైన వారి మెప్పు పొందెందుకు బడా బడా ఫ్లెక్సీలు వేస్తున్నారు. కాంగ్రెస్ లో ఒకరిద్దరు, బీఆర్ఎస్ లో ఒకదరిద్దరూ తామే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులమంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. పబ్లిక్ అన్ని గమనిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ సారి బడా లీడర్లకు ఝలక్ ఇచ్చేందుకు ఓటర్లు కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతన్న, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆశీస్సులున్నవారే చైర్మన్ సీటులో కూర్చుంటారనే చర్చ మెదక్ లో జోరుగా సాగుతోంది.**

**ప్రత్యేక ప్రతినిధి:డిసెంబర్ 09(సిరి న్యూస్ )** మెదక్ మున్సిపాలిటీ లో 32 వార్డులున్నాయి. ఆయా వార్డుల్లో ఇంకా రిజర్వేషన్లు కూడా తేలలేదు. కానీ కొందరు లీడర్లు మాత్రం తామే చైర్మన్ అభ్యర్థులమంటూ తమ సన్నిహితుల వద్ద ప్రస్థావిస్తున్నట్లు మెదక్ లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఏండ్ల తరబడి ప్రజలకు దూరంగా ఉండి వ్యాపారాలు చేసుకుంటూ ఎన్నికలు వస్తున్నాయనగానే అర్భాటం చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఏ ఒక్కరోజు ప్రజలకు అందుబాటులో ఉండని లీడర్లు సైతం తామే మున్సిపల్ చైర్మన్ అవుతామణి, పార్టీ పెద్దల ఆశీస్సులు, అండదండలు ఉన్నాయని ఓ కాంగ్రెస్ నేత గత ఆరు నెలలుగా చాప కింద నీరు లా ఆయా వార్డుల్లో తమ అభ్యర్థులను బరిలో దింపి గెలిపించుకునేందుకు శత విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. సదరు నేత ఏ వార్డులో పోటీ చేస్తారో ఇంకా క్లారిటీ లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పార్టీ లో స్థానికంగా ఉంటూ ఎమ్మెల్యే పర్యటనలు విజవంతం చేస్తూ నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఆయా వార్డులో మంచికి, చెడుకు అంటుంబాటులో ఉంటూ పార్టీ కోసం కష్టాపడే లీడర్లు ఆ ఫెక్సిలను చూసి నివ్వేరపోతున్నారు

### అర్భాటం జోరు.. ప్రజల్లో బేజారు

సదరు కాంగ్రెస్ నేత అర్భాటం అంతా ఇంతా కాదు. మెదక్ పట్టణం తో పాటు హైదరాబాద్ లోనూ భారీ కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ పెద్దల దృష్టిలో మరింతంగా ప్రసన్నం చేసుకునేందుకు సదరు నేత ఉవ్విళ్లూరుతున్నారు.గతంలో మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటి నుంచి మెదక్ నుంచి హైదరాబాద్ కు షిఫ్ట్ అయినా ఆ లీడర్ తన వ్యాపారాన్ని హైదరాబాద్ నుంచే నడిపిస్తున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ తో పాటు తన వ్యాపారాన్ని సంబంధం ఉండే అధికారులతో అక్కడి నుంచే మాట్లాడుతున్నాడు. అధికారులు ఏమైనా అంటే తాను ఎవరనుకున్నారు. హన్మాంతన్న మనిషిని అంటూ చెప్పుకుంటూ తన పనులను చక్కపెట్టుకుంటున్నాడు. సదరు నేత పలుమార్లు అధికారులను బెదిరించిట్లు ఆరోపణలున్నాయి. కానీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావ్ కు సన్నిహితుడని తెలువడంతో అధికారులు మౌనం వహిస్తూ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ప్రజలకు ఆరెండ్లు దూరమైయ్యారు. నేడు మున్సిపల్ చైర్మన్ కావాలనే ఆకాంక్ష తో మెదక్ లో ఫ్లెక్సీ ల రూపంలో బయటకు వస్తున్నారు. కానీ ప్రజలను మాత్రం రిసీవ్ చేసుకునే పరిస్థితులు కన్పించడం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

### ఎన్ని కోట్లయినా సరే తానే చైర్మన్

ఎన్నికల రిజర్వేషన్లు రాలేవు నోటిఫికేషన్ రాలేదు అయినా తానే మున్సిపల్ చైర్మన్ అంటూ ప్రచారం విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు.ఎన్ని కోట్ల రూపాయలు అయినా సరే తానే ఛైర్మెన్ అంటూ ప్రచారం చేసుకుంటున్నాడు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఏండ్ల తరబడి పనిచేస్తున్న నేతలు సదరు వ్యక్తి పై మంచి అభిప్రాయం తో లేరనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల్లో ఉండి నిత్యం ఉంటూ ఎమ్మెల్యే పర్యటనలను జయప్రదం చేస్తున్న నాయకులు ఆ లీడర్ తీరుపై తీవ్ర అసహనంతో ఉన్నారు. తెలుస్తోంది.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతన్న, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆశీస్సులున్నవారే చైర్మన్ సీటులో కూర్చుంటారనే చర్చ మెదక్ లో జోరుగా సాగుతోంది.

### బడా లీడరకు ఝలక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్న ఓటర్లు

ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బడా లీడర్లకు ఝలక్ ఇచ్చేందుకు ఓటర్లు రెడీ అవుతున్నారు. ఎన్నిపైసలు ఇచ్చినా.. ఎంత మద్యం పంచినా తీసుకొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే లీడర్లకు ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు కాగానే నగరాలకు వెళ్లి వ్యాపారాలు చేసుకునే వారికీ ఓటు వేయమని తేల్చి చెబుతున్నారు. ప్రజా పాలనా ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవేసే భాద్యత దిగువ శ్రేణి నేతలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతుంటే మెదక్ లో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోందని మేధావి వర్గం అభిప్రాయ పడుతోంది. మెదక్ లోని ఆయా వార్డుల్లో బడా నేతలకు చెక్ పెట్టేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మెదక్ జిల్లా ప్రతిభ

- ఆరు బహుమతులు కైవసం
- దక్షిణ భారత స్థాయికి రెండు ప్రాజెక్టులు ఎంపిక
- జిల్లా విద్యాధికారి విజయ



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 09(సిరి న్యూస్)** ఈనెల 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు కామారెడ్డి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మెదక్ జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం విద్యార్థి అక్షయ్,మహతి గీత హై స్కూల్ తూప్రాన్ చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి విజయ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు



1.బి మహతి గీతా హైస్కూల్ తూప్రాన్ వ్యర్థాల నిర్వహణ,ప్లాస్టిక్ లకు ప్రత్యామ్నయం అనే అంశం

2. అక్షయ్ సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం ఎమర్జింగ్ టెక్నాలజీ అనే అంశం

3.ఎస్ గణేష్ ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ లింగాయపల్లి నీటి సంరక్షణ మరియు నిర్వహణ అంశం

4.సాయద తల్హా గీతా హై స్కూల్ నర్సాపూర్ తృతీయ బహుమతి ఎమర్జింగ్ టెక్నాలజీ అంశం

5.సాయి సహస్ర ద్వితీయ బహుమతి సరస్వతి కాన్వెంట్ హై స్కూల్ మెదక్ వినోద భరిత గణితం అనే అంశం

6.ఆఫీసా సరస్వతీ కాన్వెంట్ హై స్కూల్ మెదక్ తృతీయ బహుమతి వినోద భరిత గణితం అనే అంశాలపై ప్రతిభ కనబరిచారు. విజేతలకు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు బహుమతులు అందజేశారు.గీత హై స్కూల్ తూప్రాన్ విద్యార్థిని మహతి మరియు సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం విద్యార్థి అక్షయ్ ఇద్దరు ఈనెల 19 నుండి పటాన్చెరులో నిర్వహించే దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని వారు తెలియజేశారు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ పరిధిలో కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ లు అభినందించారు ఇదే స్ఫూర్తితో దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

---

# మానవ అవయవాల రూపంలో ముగ్గులు

- సైన్స్ రూపంలో విద్యార్థులకు పోటీలు
- విద్యార్థులు చైనా మాంజాను వినియోగించవద్దు
- 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ద్విచక్ర వాహనాలను నడపవద్దు

**గుమ్మడిదల, జనవరి 9 ( సిరి న్యూస్ ):** మానవ అవయవాలను సైన్స్ రూపంలో ముగ్గులు వేసి పలువురు ఉపాధ్యాయుల విద్యార్థు ల ప్రశంసలను అందుకున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ రూపంలో ముగులను వేసి రంగు లు నింపి తమ ప్రతిభను చాటుకున్నారు . పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వాకిట శ్రీదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృం దం కలిసి ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులు రంగోలి రూ పంలో సమాజంలో విద్యార్థు లు సబ్జెక్టుకు సంబంధించి అవగాహనను పెంచడానికి గులాబీ, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, నారింజ రంగులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణ, సేవ్ ది వాటర్, సేవ్ ద ఎర్త్, జై జవాన్ జై కిసాన్, కిడ్నీ, గుండె, ఎదుగుతున్న శిశువుతో గర్భాశయం, గ్రహాలు తిరిగే కక్ష, రాకెట్, సర్ సి.వి.రామన్ రూపాయలను సంక్రాంతి సందర్భాన్ని తెలిపే భోగి మంటలు ,పాలపుంగులు, పాఠశాల విజన్ లాంటి ఎన్నో రకాల ప్రదర్శన గావించి తోటి విద్యార్థుల ఉపాధ్యాయుల ప్రశంసలను అందుకున్నారు. ఈ రంగోలి పోటీలో 6,7,8 జూనియర్స్ విభా గం , 9, 10 సీనియర్స్ విభాగం విద్యార్థులు త్రిపుర, చికిత్, నందిని, భవ్య హరిత, గుణశేఖర్ ప్రథమా ద్వితీ య తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ మణికుమార్, ప్రసన్నలక్ష్మి, శశిరేఖ, శ్రీదేవి, శ్యామల, హుసేని పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ కుమార్, నవనీత, మాధవి విద్యా వాలంటరీలు విద్యార్థులను ప్రోత్స హించి కార్యక్రమాన్ని నిర్వహించడానికి తోడ్పాటు అందించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సం క్రాంతి సెలవుల్లో విద్యార్థులు పతం గులు ఎగిరేసేటప్పుడు చైనా మం జా వాడరాదని, 18 సంవత్సరాలు నిండని విద్యార్థులు ద్విచక్ర వాహ నాలు నడపరాదని, రోడ్డుపై నడిచేటప్పుడు ఎడమవైపు నడవాలని భద్రతను చూసుకోవాలని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వాకిట శ్రీదేవి విద్యార్థులకు వివరించారు.








---






# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

## కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, జనవరి 09(సిరిన్యూస్) :** గ్రామీణ యువత పల్లె స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి కప్ (సి.యం కప్) టార్చ్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య,యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం టార్చ్ని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. సీఎం కప్ ర్యాలీ పటిష్టంగా నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ, సి.యం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమేనని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీఎం కప్ క్రీడా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు . ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ముందుకు. పోతుందని గుర్తు చేశారు. పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లు గా ఎదుగొచ్చని అన్నారు. సి.యం కప్ ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి సాధన చేసి, జిల్లా లోనే కాక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్.సి.సి క్యాడెట్లు, పాల్గొన్నారు.

# మెరుగైన వసతులు అమలుకు పటిష్ట చర్యలు



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం డిసెంబర్ 09 (సిరి న్యూస్)** శుక్రవారం కుల్చారం మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికలకు అమలవుతున్న సౌకర్యాలు, విద్యా బోధన, పరిసాల పరిశుభ్రత, మెనూ, సంబంధిత వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీల , సంక్షేమ పాఠశాలల్లో వసతి గృహాలు ప్రత్యేక పరిశీలనలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు ప్రస్తుతం ఉన్న వసతులు, ఇంకా మెరుగైన వసతులు, కల్పన సంక్రాంతి సెలవు దినాల్లో క్లీనింగ్ యాక్టివిటీ అమలు చేస్తున్నట్లు వివరించారు. సంక్రాంతి సెలవు దినాల వారం రోజుల్లో మరలా వారు సెలవులు తర్వాత తిరిగి వచ్చేసరికి పరిశుభ్రత , ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ బాల,బాలికల చదువులకు ఎటువంటి అంతరాయం కలవకుండా వసతులు మెరుగుపరచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తరగతి గదుల దగ్గర నుంచి, స్టోర్ రూమ్ , కిచెన్ షెడ్ వరకు, క్లీనింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.కే.జీ.బీ.వీలు , సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు పరిశుభ్రతలో భాగంగా బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంజిల్లావ్యాప్తగా అన్ని కేజీబీవీలు లతోపాటు అన్ని సంక్షేమ వసతి గృహాలలో క్లీనింగ్ యాక్టివిటీ అమలు ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించి వారి విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంవిశేష కృషి చేస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, కుల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి,సంబంధిత కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు





# మతిస్థిమితం లేని వ్యక్తి మృతదేహం లభ్యం

**నార్సింగి, జనవరి 9 (సిరి న్యూస్):** మండల పరిధిలోని వల్లూరు వద్ద జాతీయ రహదారి 44 పై గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం వల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజి రెడ్డి కు అదే గ్రామానికి చెందిన ఎల్లబోయిన సురేష్ ఫోన్ చేసి వల్లూరు వద్ద జాతీయ రహదారి 44 పై ఉన్న హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని తెలిపాడు. అంజి రెడ్డి వెళ్ళి చూసి పోలీసులకు సమాచారం అందించారు. పెట్రోల్ బంక్ సిబ్బంది, చుట్టు పక్కల వారిని మృతుని గురించి వాకబు చేయగా మృతుడు గత రెండు నెలల నుంచి మతి స్థిమితం లేకుండా చుట్టు పక్కల తిరుగుతూ దాబాలలో పెట్టిన అన్నం తింటూ, రోడ్డు పక్కన పడుకునే వాడని తెలిసింది. మృతుని వయస్సు 60-70 సం ఉండి, బూడిద రంగు టీ షర్ట్, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, షర్టు పై "డెనిమ్ సిన్స్ 98" అని, ప్యాంట్ పై "క్లీమాకోల్" అని ఉందని, తెల్లని పెరిగిన గడ్డం, మీసాలు తల పై జుట్టు ఉందని, ఎడమ చేతి పై పుట్టు మచ్చ ఉన్నట్లు తెలిపారు. మృతుడికి మతిస్థిమితం లేక, సరిగ్గా తినడానికి దొరకక అనారోగ్యం తో మరణించినట్లు తెలుస్తుందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెల్సిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



**చిలిపిచేడ్ జనవరి 9(సిరి న్యూస్)** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చిలిపిచేడ్ ఎస్ఐ నర్సింలు సూచించారు. శుక్రవారం మెదక్ టు సంగారెడ్డి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. భద్రత మాత్సవాల సందర్భంగా అవగాహన కల్పిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ సిబ్బంది తెలియజేశారు.

# నూతన ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఆహ్వానం



**చిలిపిచేడ్ జనవరి 9(సిరి న్యూస్)** చిలిపిచేడ్ మండల పరిధిలోని జగ్గంపేటMPPS ప్రాథమిక పాఠశాల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకమండలి సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మౌనిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి జానమోల్ల స్రవంతి రాందాస్ గౌడ్, ఉప సర్పంచ్ బండల్లా లింగమయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యాయులు శేఖర్, వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచ్ సికింద్రాపురం పోచయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ మమత యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం 5 లక్షల ,45 వేలు



**కౌడిపల్లి జనవరి 9 ( సిరి న్యూస్ )**మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 5 లక్షల,45 వేల,476 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద శుక్రవారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప ,, విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాలుగు నెలల 20 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, శ్రీ శివ కేశవ స్వచ్ఛంద సేవా సమితి ఉప్పల్ ,భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ 5 లక్షల,45 వేల,476 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూచన్ పల్లి ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ చారి , బాలరాజ్ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ సాయగౌడ్ , మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశం ఏఎస్ఐ మల్లయ్య , గ్రామ పెద్దలు, ,ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భగోష వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**చిలిపిచేడ్ జనవరి 9(సిరి న్యూస్)** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం రాందాస్ గూడ గ్రామంలో శుక్రవారం జిల్లా పశుగాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గౌరీ శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులకు గ్రామ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చిలిపిచేడ్ మండలం పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడి కట్టేలా చూసుకోవాలన్నారు లేక దూడలకు నట్టల నివారణ మందు తాగించుకోవాలని పాడి రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఎ, ఆకుల గట్టయ్య, విఏఎస్, యాదయ్య, మెదక్ జిల్లా గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం, శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్రులు విజయ్ కుమార్, సంగారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మధుసూదన్, వార్డు మెంబర్లు బాబురావు సిబ్బంది శంకర్ గ్రామ ప్రజలు మరియు గ్రామ పాడి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా ర్యాలీ

**తూప్రాన్ జనవరి 9 సిరి న్యూస్** తూప్రాన్ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులచే స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొనిశుక్రవారం రోజు ర్యాలీ నిర్వహించారు అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర భారత్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా ఇంగ్లాండులలో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు భారతదేశాన్ని ప్రేమించి భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది ప్రతి ఒక్క విద్యార్థి మహనీయుని బాటలో నడవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్ లోకేష్ మణిదీప్ అభిషేక్ హర్షవర్ధన్ మనుతేజ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు





## సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పై అవగాహన పెంచిన సంక్రాంతి సంబురాలు

నార్సింగి, జనవరి 9 (సిరి న్యూస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంక్రాంతి సంబురాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. మండల విద్యాధికారి గంగా బాయి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సంబరాలలో విద్యార్థుల తో ముగ్గుల పోటీలు, భోగి మంటలు, పతంగుల ఎగురవేత తో పాటు సంప్రదాయ నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా బాయి మాట్లాడుతూ విద్యార్థులలో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పై అవగాహన పెంచేలా ఈ కార్యక్రమాలు నిలిచాయని అన్నారు. విద్యార్థులకు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, సంక్రాంతి ఉత్సవాలు ప్రతీ ఒక్కరిలో ఉత్సాహం, ఐక్యత ను నింపాలని గంగా బాయి ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పండుగ సంప్రదాయాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సంబరాలలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రవి చందర్, ఉపాధ్యాయులు రామ కృష్ణ, పూర్ణ చందర్, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి

**నర్సాపూర్ జనవరి 9 (సిరి న్యూస్)**మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోసమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా కష్టపడి పని చేయాలని అన్నారు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేశారని, ఒక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా నిర్మించలేదు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికి కాపాడుకోవడానికి స్వార్థం రాజకీయలు చేస్తున్నారు. కానీ అభివృద్ధి చేయలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొస్తామన్నారు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి, పట్టణ ప్రజలకు టోల్లేట్ చార్జీలు లేకుండా ఎత్తివేస్తామన్నారు. పట్టణంలో గార్నమెంట్ కార్యాలయాలకు



సొంత భవనాలు నిర్మిస్తాం అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త మున్సిపల్ ఎన్నికల్లో గడపగడపకు తిరిగి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి మెజారిటీ వార్డులు కైవసం చేసుకుంటున్నారు.. ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన వారిని సస్పెండ్ చేయడం జరుగుతుంది అన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం,రాజు యాదవ్, రాధాకృష్ణ గౌడ్,నర్సాపూర్ పట్టణ వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**తూప్రాన్ జనవరి 9 సిరి న్యూస్** తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం రోజు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు.సాంప్రదాయ దుస్తులను ధరించి మట్టితో బొమ్మరిల్లు నిర్మించి విద్యార్థినీలు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి వివిధ రకాల కలర్లతో ముగ్గులను సుందరంగా తీర్చిదిద్ది ఆడి పాడారు విద్యార్థులు పాఠశాల ఆవరణలో గాలిపటాలను ఎగరవేశారు అందరూ కలిసి భోగి మంటలు వేసి నృత్యాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు మల్లికార్జున్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులచే సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డెన్ ప్రసాద్ ప్రైమరీ ఇన్చార్జ్ రెహానా మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి
- అన్నారంలో సొంత నిధులతో క్రీడా ప్రాంగణం



**గుమ్మడిదల, జనవరి 9 ( సిరి న్యూస్ )** నేటితరం యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి కనబరచాలని సిజిఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్మల గోవరన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులో సిజిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సొంత నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రీడా ప్రాంగణంలో ఫ్లడ్ లైట్లు, సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. ట్రస్టు చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడం తో పాటు శారీరక దృఢతనూ అందిస్తాయని పేర్కొన్నారు. నేటితరం యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి కనబరచాలని సూచించారు. క్రీడల ద్వారా సమాజంలో స్నేహభావం పెంపొందుతుందని, క్రీడాస్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి, రాజశేఖర్, వేణు, స్థానిక నాయకులు తుపాకుల రాజు, రుక్మారెడ్డి సంజీవరెడ్డి, దేవేందర్ రెడ్డి, గోపాల్, దర్గాశీను లక్ష్మణ్, శేఖర్ గౌడ్, కిషన్, బాబర్, సంపత్, గణేష్ అప్ప, మంగయ్య, మురళి , శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, జయపాల్ రెడ్డి, క్రీడాకారులు, యువకులు మహిళలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

**క్రీడల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి**

ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు గుమ్మడిదలలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సి జి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలలో ప్రతి ఒక్క విద్యార్థితో పాటు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని గోవర్ధన్ రెడ్డి కోరారు.



# కేతకి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలపై సమావేశం



**ఝరాసంగం జనవరి 9 సిరి న్యూస్:** ఫిబ్రవరి మాసంలో నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా కేతకీ ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వాహణపై ఆలయ పాలక వర్గం శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగిందని ఆలయ పాలకవర్గం చైర్మన్ చంద్రశేఖర్, ఈఓ శివరుద్రప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి ఆలయ అలంకరణ, పూలతో డెకరేషన్, పేయింట్, చల్వపందిళ్ళ ఏర్పాటు, పార్కింగ్ నిర్వాహణ, కరపత్రాలు, గోడపత్రికల ముద్రణపై సమావేశంలో చర్చించామన్నారు. వీటి ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థల నుండి ముందుగా కొటేషన్లు తీసుకుని ఎవరు తక్కవకు కోట్ చేస్తే వారికి పనులు కెటాయించాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ఆలయానికి వచ్చే వివిధ రహదారుల మరమ్మత్తులపై సంబందిత అధికారులను కలిసి విన్నవించాలని పాలకవర్గం నిర్ణయించిందని వారు పేర్కొన్నారు. మిగితా ఏర్పాట్లపై మరోమారు సమావేశం నిర్వహించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావుపాటీల్, పాలకవర్గం సభ్యులు మల్లికార్జున్, మల్లయ్యస్వామి, నవాజ్‌రెడ్డి, మల్‌శెట్టి, మల్లప్ప, శివకుమార్, లక్ష్మణ్, బసయ్యస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో

# సంక్రాంతి సంబురాలు



**గుమ్మడిదల రూరల్ జనవరి 9 (సిరి న్యూస్)** మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులచే సంక్రాంతి సంబురాలు నిర్వహించారు శుక్రవారం గుమ్మడిదల మండలంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గురుజ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు విద్యార్థినులు తమ తమ పాఠశాల ఆవరణ లో ముగ్గులు వేసి తమ పండుగ సంతోషాన్ని చాటుకున్నారు అనంతరం ఉపాధ్యాయురాలు గురుజ మాట్లాడుతూ ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వినూత్న ముగ్గులతో సంప్రదాయాన్ని చాటుకుంటున్నారని సందేశాత్మక ముగ్గులు వేస్తు ఇది ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి సంతోషంగా ఉందని విద్యార్థులకు మరింత స్ఫూర్తినిస్తాయి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం




- పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట. జనవరి 9. (సిరి న్యూస్)** సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా మన్కు అలవేణి నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని, ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలను మార్కెట్కు తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్యం కోసమే సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీ




**గుమ్మడిదల రూరల్ జనవరి 9 ( సిరి న్యూస్ )** యువతలో చైతన్యం నింపి క్రీడల్లో రాణించే ఆరోగ్య సమాజం కోసమే సీఎం కప్ -2026 టార్చ్ ర్యాలీ లక్ష్యమని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు శుక్రవారం గుమ్మడిదల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ తీశారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించి క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించడమే ప్రధాన ఉద్దేశ్యంగా పని చేస్తామని తెలిపారు సీఎం కప్ -2026 పోటీలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహకాలు శిక్షణ అవకాశాలు కల్పించబడతాయన్నారు ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో 28 నుంచి 31 వ వరకు మండల స్థాయి ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 10నుంచి 14వరకు జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగుతాయన్నారు. యువతకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్రీడా సంఘాలు యువత అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల్ తహసిల్దార్ పరమేశం మున్సిపల్ కమిషనర్ దశరథ్ మండల్ ఎంఈఓ పౌలిన ఎంపీఓ దయాకర్ రావు ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ తులసిదాస్ వివేకానంద స్వచ్ఛంద సేవ సమితి అధ్యక్షులు బిక్షపతి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు




**పటాన్ చెరు, జనవరి 9, (సిరి న్యూస్):**మండల పరిధిలో ని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లో శుక్రవారం నాడు ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు తమ తమ పాఠశాల ఆవరణ లో ముగ్గులు వేసి తమ పండుగ సంతోషాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు ఎం పీ పీ ఎస్ టౌన్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయిరాలు విజయ, ఉపాధ్యాయులు పద్మ, జ్యోత్స్న, జీవన లత, శబరి ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని ఇస్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు సుగుణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే పలు ప్రైవేట్ పాఠశాల లో కూడా ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. రేపటి నుంచి పాఠశాల లకు సంక్రాంతి పండుగ సెలవులు ఇవ్వడంతో ఈ రోజే అన్ని చోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండల పరిధిలో ని ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంచార్జి హెడ్ మాస్టర్ రామానుజం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థుల తో రంగు రంగుల పతంగులు ఎగుర వేసి పండుగ విశిష్టత ను విద్యార్థుల కు వివరించారు. చిట్కుల్ వీకర్స్ కాలనీ కూడా ఉపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. అలాగేమండల పరిధి లోని నందిగామ యూ పీ ఎస్ స్కూల్ లో కూడా ఉపాధ్యాయులు కళ్యాణి, శైలజ, శారద ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.




## ఖాదిరాబాద్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు



**వట్ పల్లి జనవరి 9 (సిరిన్యూస్)**వట్ పల్లి మండలం పరిధి లోని ఖాదిరాబాద్ ప్రభుత్వ పాఠశాల లో శుక్రవారం నాడు ముందస్తు సంక్రాంతి పండుగ సంబురాలు నిర్వహించారు. పీ ఎస్ హెడ్ మాస్టర్ కవిత కుమారి ఆధ్వర్యంలో బాలికలు ముగ్గులు వేసి తమ పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు సుజాత, అలేఖ్య, సాధన, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ డైరీని ఆవిష్కరణన ఎంఈఓ



**గుమ్మడల, జనవరి 9 (సిరి న్యూస్ ):** పి ఆర్ టి యు ఉపాధ్యాయులకు సంబంధించిన డైరీ తోపాటు క్యాలెండర్ ను మండల విద్యాధికారి పౌలీనా కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి పి. విజయకుమార్, అసోసియేట్ అధ్యక్షులు విశ్వనాథ్, కార్యదర్శి మురళి, జిల్లా బాధ్యులు టేకులపల్లి సునీత, రాష్ట్ర బాధ్యులు రాజేశ్వరి, ప్రభాకర్ రెడ్డి, అప్పిరెడ్డి, ఉదయ్ కుమార్, రాజు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకలవ్య క్యాలెండర్ ఆవిష్కరణ



**గుమ్మడిదల, జనవరి 9 (సిరి న్యూస్)** మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదల గ్రామానికి చెందిన ఏకలవ్య సంఘం క్యాలెండర్ను సంఘం అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంఘంలో కలిసికట్టుగా ఉంటూ సంఘం అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు వినోద్, సభ్యులు శ్రీనివాస్, రాజు, మహేష్, రమేష్, దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ, భాస్కర్, తుడుం రవి ,భాస్కర్ ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ ఏ ను మర్యాద పూర్వకంగా కలసిన ఏ సీ పీ



పటాన్ చెరు, జనవరి,9, (సిరి న్యూస్): విభజన లో భాగంగా నూతనంగా ఏర్పాటైన ఆర్ సీ పురం పోలీస్ స్టేషన్ ల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నియమితులైన శ్రీనివాస్ కుమార్ శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని ఇక్కడి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# గీతా స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**తూప్రాన్ జనవరి 9 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలోని గీతా స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా శుక్రవారం రోజు నిర్వహించారు వేకువ ఝామునే అరుణారుణ కాంతులతో మెరిసి పోతున్న ఆకాశం తను వెచ్చనని సూర్య కిరణాలతో భూమిని తాకుతున్న వేళ సంక్రాంతి వేడుకలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా రంగులు రంగవల్లులు పలు రంగుల్లో




మెరిసి పోతుండగా హరిదాసులు బుడబుక్కల వాళ్ళు,సాంప్రదాయ వస్త్రధారణలో



విద్యార్థుల నృత్యాలు మైమరిపించి మురిపించిన గీతా స్కూల్ ప్రాంగణం సంక్రాంతి సంబరాలతో ఆకట్టుకున్న చిన్నారుల అద్భుత దృశ్యాలు ముఖ్యంగా గోదాదేవి రంగనాయకుల వేషధారణలో అంగరంగ వైభవంగా చిన్నారుల వేషధారణలతో ఆకట్టుకున్నారు చిన్నారులకు భోగిపళ్లు పోసే కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ఉష విద్యార్థులకు తలంబ్రాలు పోసి ఆశీర్వదించారు గోదాదేవి రంగనాయకుల కల్యాణ ఘట్టం ఆకర్షణీయంగా నిలిచింది పండుగ సంస్కృతి సంప్రదాయాలను ఉపాధ్యాయురాలు రమాదేవి వివరించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు లోగిళ్లలో వెలుగులు నింపాలని కోరుకుంటూ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భరత్ మౌనిక ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పాఠశాలలను సందర్శించి ధృవీకరణ పత్రాల దరఖాస్తుల స్వీకరణ







**నార్సింగి, జనవరి 9 (సిరి న్యూస్) :** తహసీల్దార్ గ్రేస్ బాయి శుక్రవారం మండలం లోని పలు పాఠశాల లను సందర్శించి విద్యార్థులకు అవసరమైన ధృవ పత్రాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతూ కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు నార్సింగి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భీం రావు పల్లి లోని ప్రాథమిక పాఠశాల ను సందర్శించి, ధృవ పత్రాల కోసం దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అవసరమయ్యే ధృవీకరణ పత్రాల కోసం వారి విలువైన సమయం వృథా కాకుండా, చదువుల పై పూర్తి దృష్టి పెట్టాలన్న కలెక్టర్ రాహుల్ రాజ్ మంచి ఆలోచన అమలు లో భాగంగా విద్యార్థుల వద్దకు తామే స్వయంగా వెళ్ళి దరఖాస్తులను తీసుకున్నామని తెలిపారు. పాఠశాలల సందర్శన లో భీం రావు పల్లి పాఠశాల లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కు పై చదువుల కోసం కావలసిన కుల, ఆదాయ, నివాస ధృవ పత్రాల కోసం దరఖాస్తులను, పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న కొందరు విద్యార్థుల జనన ధృవీకరణ పత్రాలలో మార్పులు చేయాల్సి ఉందని అక్కడి ఉపాధ్యాయులు తెలుపగా వారి వద్ద నుంచి కూడా దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. నార్సింగి లోని ఉన్నత పాఠశాల లోని 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి అవసరమున్న 30 వరకు కుల, ఆదాయ, నివాస ధృవ పత్రాల కోసం దరఖాస్తులను తీసుకున్నామని అన్నారు. ప్రభుత్వం తరపున విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతుల ను పర్యవేక్షించామని అన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత, సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షల కోసం సన్నద్ధం కావాలని, ఇష్టంగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించామని అన్నారు. పాఠశాలల సందర్శనలో ఆర్.ఐ శ్రీధర్, మేఘన, జీపీఓ వైష్ణవి పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా పెద్దాపూర్ ఎంపిక



**వెల్దుర్తి,జనవరి 09,( సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండలం లోని పెద్దాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా జిల్లా కలెక్టర్ ఎంపిక చేశారని తాహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. తూప్రాన్ ఆర్డీవో ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో తాహాసిల్దార్ పర్యటించిన అనంతరం మాట్లాడుతూ. కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు పెద్దాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసినట్టు తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పాఠశాల అలాగే అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేశారు. బర్త్ సర్టిఫికెట్లు లేని వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే అట్టి బర్త్ సర్టిఫికెట్ను జారీ



చేస్తామని తెలిపారు. ప్రతి శుక్రవారం రెవెన్యూ బృందం పెద్దాపూర్ గ్రామాన్ని సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ,నర్సింగ్ యాదవ్, గ్రామ సర్పంచ్ రంగారెడ్డి,ఉపసర్పంచ్ లావణ్య,వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ లో అగ్నిమాపకాలపై అవగాహన



**సదాశివపేట. జనవరి 9. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని ఆరూర్ శివారులో గల నయార శ్రీ సత్య ఫిలిం స్టేషన్ లో అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదంపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫిల్లింగ్ స్టేషన్ లోని సిబ్బందికి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపకాలు ఏర్పడినప్పుడు అగ్నిప్రమాదం తొలగించడానికి సరిపడ్డ పరికరాలు ఫీలింగ్ స్టేషన్లో తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది మునాఫ్, రవీందర్, శ్రీశైలం, నాగరాజు, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి



**వెల్దుర్తి, జనవరి 9 (సిరి న్యూస్)** విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని భాష్యం విద్యా మందిర్ కరస్పాండెంట్ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలో గల భాష్యం విద్యా మందిర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు విద్యార్థులతో కలిసి వైభవంగా నిర్వహించారు, ఈ వేరకు విద్యార్థుల కు ముగ్గులపోటిలు నిర్వహించారు,పాఠశాల లో పండుగ వాతావరణం నెలకొంది, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను జయప్రదం చేద్దాం



జనవరి 09 (సిరి న్యూస్) వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్లో నిర్వహించే జయంతి వేడుకల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వడ్డెర కుల బాంధవులు అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దుర్గా సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వడ్డెర కులస్తుల ఉనికిని వెలుగులోకి తెచ్చిన ఓపన్న జయంతిని ఘనంగా నిర్వహించడం వడ్డెర బంధువుల సమిష్టి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షులు జర్పాటి రాజు, మెదక్ మండల అధ్యక్షులు సంపంగి రమేష్, రాష్ట్ర నాయకులు వల్లపు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాంగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం




**మెదక్ జనవరి 09(సిరిన్యూస్)** హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో శుక్రవారం రోజు ఘనంగా స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. ఇందులో భాగంగా 55 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బోధన చేశారు. స్వయం పాలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గా ప్రసన్న లక్ష్మి మండల విద్యాధికారిగా నందీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత్ మరియు పాఠశాల సబార్డినేట్ గా మహేష్, వినయ్ లు వ్యవహరించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మధుమోహన్, సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా రాజేందర్ రెడ్డి, రాజు, సంతోషికుమారి, ఎల్లం, గంగమణి, కృష్ణవేణి, శశి కుమార్ రెడ్డి లు వ్యవహరించారు.

# ఆస్తి కోసం అత్తను చంపించిన అల్లుడు



గజ్వేల్ జనవరి 09(సిరి న్యూస్) అత్త ఆస్తి పై కన్నేసి కన్నతల్లి లాంటి అత్తను కిరాయి హంతకులతో కలిసి అత్యంత దారుణంగా ఓ అల్లుడు హతమార్చాడు. శుక్రవారం కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గజ్వేల్ ఏసీపీ నర్సింహులు, తోగట సీఐ లతీఫ్, కుకునూర్ పల్లి ఎస్సై శ్రీనివాస్ లతో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామ పంచాయితి పరిధిలోని సార్లవాడ కు చెందిన ఏలూరి రాములమ్మ రాజీవ్ రహదారి పక్కన హోటల్ నడుపుతోంది. రెండో కూమర్తె రాధిక ను ప్రవేట్ జాబ్ చేస్తున్న ములుగు మండలం తునికి బొల్లారంకు చెందిన జీవన్ రెడ్డి (30) కి ఇచ్చి వివాహం చేశారు . కోరోన సమయంలో జీవన్ రెడ్డి చేస్తున్న ఉద్యోగం కోల్పవడంతో ఆర్థిక సమస్యలు వచ్చి అత్తను డబ్బులు ఇవ్వమని అడుగగాఇవ్వకపోవడంతో ఎలక్ట్రిషియన్ పని చేసుకుంటు ఉన్న సమయంలో సేక్కురిటీ గార్డ్ గా పని చేస్తున్న సలీం పరిచయమైనాడు అదే క్రమంలో తన ఆర్థిక కష్టాలు సలీం తో చేప్పుకోనే వాడు మ అత్త దగ్గర చాలా ఆస్తి నాకు ఇవ్వడం లేదు వదిన వాళ్లకే ఇస్తుంది మా అత్తమ్మ వాళ్ళ హోటల్ రోడ్ కి ఉంది బాగా నడుస్తుంది ఈ ప్రైవేట్ జాబ్ ఎన్ని రోజులు చేయాలి మా అత్తమ్మ ఆ హోటల్ నాకు ఇస్తే

▪ సుపారీ గ్యాంగ్‌తో కలిసి ఘాతుకం.. నిందితుల అరెస్ట్

నేను నడుపుకునే వాణ్ని బాగా డబ్బులు సంపాదిన్చుకునేవాన్ని కొన్ని సార్లు భార్య రాధిక ను కుడా మీ అమ్మ ను డబ్బులు అడుగు అని చెప్పినా భార్య మనమే సంపాదించుకోవాలి నేను అడుగను అని చెప్పేది నాకు మాత్రం మా అత్త వాళ్ళ హోటల్ భూమి నాకు ఇస్తే లైఫ్ సెటిల్ అవుతది అని మనసులో పెట్టుకొని అనే అక్కసు తన అత్త కు ఉన్న కోట్లాది రూపాయల ఆస్తిపై కన్నేశాడు. ఆమెను చంపితే హోటల్, భూమి దక్కుతాయని పథకం రచించాడు.ఈ నెల 6న తన అనుచరులతో కలిసి కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సార్లవాడలోని అత్త ఇంటికి వెళ్లిన జీవన్ రెడ్డి, ఆమె టీ ఇస్తుండగా ఒక్కసారిగా దాడి చేయించాడు. టవల్‌తో మెడకు ఉరి బిగించి, దిండుతో ముఖాన్ని అదిమి పట్టి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. గతంలోనూ ఆమెను పెట్రోల్ పోసి చంపేందుకు విఫలయత్నం చేసినట్లు విచారణలో తేలింది. నిందితులు జీవన్ రెడ్డి, సలీమ్, పాండు, మహేష్, కృష్ణ ,సత్యనారయణ , నరేష్ లను ను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు బైకులు 7 మైబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించారు

# అందుబాటులో ఉండాలి

- గత ప్రభుత్వంలో పెత్తనం చెలాయించి ఇప్పుడు ఏమి ముఖం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తారు.
- ప్రజల సమస్యలు తెలుసుకోవాలి.
- మాకు పార్టీల మీద నమ్మకం లేదు




**ఆందోల్ జనవరి 9,(సిరి న్యూస్)** ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 4,5,6,7,8, వార్డ్ లో కౌన్సిలర్ బరిలో చాలామంది ఉన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, బి ఫాం అంటే పార్టీ గుర్తుల మీద ఎవరైతే బరిలో ఉంటారో వారు నమ్మకంగా ఉన్న వారైతేనే మేము ఓటు చేస్తామని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా, వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన పథకాలన్నీ వారికి అందజేశారు. అర్హులు అయిన వారిని పట్టించు కోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజల సమస్యలు తెలుసుకోకుండా రాజకీయ నాయకులు పెత్తనం చేశారు. ఇప్పుడు మా ముందుకు ఓట్లు అడగడానికి ఎలా వస్తారో చూస్తామని గ్రామ ఓటర్లు అంటున్నారు. ఎలాగైనా పార్టీ గుర్తులే కాకుండా స్వతంత్ర అభ్యర్థులుగా ఎవరున్నా మేము వ్యక్తిని చూసి ఓట్లు వేస్తామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటే మాకు పార్టీల మీద నమ్మకం లేదు, వ్యక్తి కావాలని, అందుబాటులో ఉండాలని , సమస్యలు తెలుసుకోవాలని అలాంటి వ్యక్తినే మేము గెలిపించుకుంటామని పుర ఓటర్లు ధీమాగా ఉన్నారు. ఎలాగైనా ఈసారి అందోల్ లో రసవత్తరంగా ఎన్నికలు జరుగుతాయని రాజకీయ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**హత్నూర, జనవరి 9 (సిరి న్యూస్)** సిఎం సహాయ నిధి క్రింద రూ.60 విలువైన చెక్కును శుక్రవారం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లముల ఎల్లమ్మకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అజీజ్ చేతుల మీదుగా అందజేశారు.బాధితురాలు ఎల్లమ్మ అనారోగ్య రిత్యా ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా నిధులు మంజూరయ్యాయని వారు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో వైద్యం పొందే పేదవారికి సిఎం సహాయ నిధి ఆర్థికంగా భరోసాగా



## సిద్దిపేట జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రష్మీ పెరుమాళ్




**సిద్దిపేట జనవరి 09 (సిరి న్యూస్)** శుక్రవారం సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అందరూ కలిసి టీం వర్క్ చేయాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కార్యాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి పోలీస్ అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, సుమన్ కుమార్ మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు..

## శంభు దేవాలయ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు



**గజ్వేల్ జనవరి 09( సిరి న్యూస్)** సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు దుద్దెడ శంభు దేవాలయ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు అలాగే ఆలయ ట్రస్ట్ సభ్యులు ఈనెల 13, 14, 15 తేదీలలో జరిగే దుద్దెడ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, కల్యాణానికి మాజీ మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ శంభు దేవాలయములో జరిగే శివపార్వతుల కళ్యాణానికి తప్పకుండా హాజరవుతానని, దుద్దెడ శంభు దేవుని కృపాకటాక్షాలతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, ట్రస్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలుముల రామ్మోహన్ ముదిరాజ్, నాయకులు దోమల ఎల్లం, పబోజు భాస్కర్, సలేంద్ర రమేష్ చందర్, ఎండి.మగ్దుమ్, పల్లె బాబు, బసవరాజు నవీన్ చంద్, జక్కుల శ్రీశైలం, కెమ్మసారం సంతోష్, మెరుగు శివ కుమార్,గాధగోని రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

## చైనా మాంజా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు కేసు నమోదు

**హత్నూర, జనవరి 9 (సిరి న్యూస్)** ప్రజలకు హాని కలిగించే నిషేదిత చైనా మాంజా (దారం) ను అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మహమ్మద్ వాజీర్ అనే వ్యక్తి తన షాపులో నిషేధిత మాంజాను అమ్ముతున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం షాపు వద్దకు వెళ్లి తనిఖీ చేయగా అందులో నైలాన్ సింథటిక్ చైనా మాంజావి 19 బాబిన్ లను స్వాధీనం చేసుకున్నామన్నారు.పంచుల సమక్షంలో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి వాజీర్ పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.వ్యాపారులెవరూ చైనా మాంజాను విక్రయించకూడదని హెచ్చరించారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.